# ప్రేమయుద్ధంలో..



పూర్ణేందుబింబ నిష్యంద ధవళజ్యోత్స్నామయూఖాలు ప్రపంచాన్ని చల్లగా పరుచుకొంటున్న వేళ -

చిరుగాలి అలలలో వెన్నెల కిరణాలు తణుకులీనుతూ వింతగా ప్రతిఫలిస్తూంటే 'అత్తగారింటికి పయనమయ్యే కొత్త పెళ్లికూతుర్లా' మందంగా, గంభీరంగా ముందుకు సాగుతోంది గోదావరి.

'వెండిపూత పూసినట్లుగా' వింతగా మెరుస్తున్నాయి ఇసుకతెన్నెలు.

గోదావరీ మాత నూతనంగా ధరించిన వడ్డాణంలా ఉంది క్రొత్త బ్రిడ్జి, ఆ బ్రిడ్జిమీద వెలుగుతున్న దీపాలు తోరణాల్లా నదిలో ప్రతిబింబిస్తున్నాయి.

రాధ ఒడిలో తలచేర్చి పడుకున్న గోపాలం మొహం 'సామ్రాజ్యాన్ని జయించిన చక్రవర్తి' లా వెలిగిపోతోంది.

"రాధా" మత్తుగా గోముగా గోపాలం కంఠం.

"గోపీ" శృతిచేసిన తీగను మీటినట్లుగా రాధ కంఠం.

"రాధా! నీ నవ్వులా నిర్మలమైన ఈ వెన్నెల, నీ నడకలా గంభీరమైన గోదావరి, నా చల్లని ఒడిలాంటి ఈ ఇసుక తిన్నెలు, నీ అందాన్ని అనుకరిస్తున్నట్లుగా ఈ ప్రకృతి.... అబ్బ... ఈ క్షణాలు లాగే శాశ్వతంగా నిలిచిపోతే!!!.." ఊహల ఊయలలూగుతూ అన్నాడు గోపాలం.

"ఆనాడు యమునాతీరంలో రాధాకృష్ణుల రాసలీల... ఈనాడు గౌతమీతీరంలో రాధాగోపాలంల ప్రేమగోల..." కిలకిల నవ్వుతూ అంది రాధ.

నవ్వులా అవికావు గగనగంగ కెరటాల సవ్వడులు.

నా ఎదవీణను మీటే రాగాల సరాగాల జడులు.

"అబ్బో దొరగారికి కవిత్వం వచ్చేస్తోందే" క్రీగంట అలవోకగా చూస్తూ విరిసీ విరియని చిరునవ్వు నవ్వుతూ అంది రాధ.

"నువ్వు నాచెంతనుండాలేగానీ కవితా సుమాల మాలలతో నీ కంఠసీమను ముంచెత్తనూ!" వెలిగే కళ్లతో అన్నాడు.

"అబ్బ బోర్... కవిత్వం... గివిత్వం అంతా పాత చింతకాయ పచ్చడి... ఇంకేమన్నా మాట్లాడు." మావిచిగురు మేసిన కోయిలలా మత్తుగా అంది రాధ.

# పోతుకూరి వెంకట రమణి

రాధ మెడక్రింద లోయలోకి చొరబడటానికి వృధాప్రయాసపడుతున్నాడు చంద్రుడు.

"యూసీ... రాధా... ఇద్దరు ప్రేమికులు ఏకాంతంగా ఉన్నప్పుడు మాటలకన్నా చేతలే ఎక్కువగా ఉండాలి అని ప్రేమారావ్ ప్రవచించేరు తెలుసా? ఆ ప్రకారం ఇపుడు మనం..."

"ఇదిగో పెళ్లయేవరకు పిచ్చివేషాలు వెయ్యొద్దని ముందే చెప్పాను" తర్జనితో బెదిరిస్తూ అంది రాధ.

"ప్లీజ్ రాధా.. ఒక్కసారి... నీ సుమవేసల లతా తనూ స్పర్శాభాగాన్ని ఈ ప్రేమయాచకునికి కలుగజెయ్యి. రా. . ఒక్కసారి.. గాలికికూడా చోటీయని మన కౌగిలిలో కాలాన్ని కట్టిపడేద్దాం... ప్లీజ్... రాధా..."

ఎత్తునుండి క్రిందకు పడినట్లు 'దబ్' మనే శబ్దం ఆ వెనుకే 'అమ్మా' అనే బాధాపూర్వక ఆర్తనాదం ప్రతిధ్వనించాయా నిశ్శబ్దనిశీధిలో.

"ఒరేయ్... ఒరేయ్... గోపాలం అబ్బా నీ కలలు, కలవరింతలు పాడుగాను. నా నడుం విరగ్గొట్టావుగదరా" నడుం పట్టుకొని మూలుగుతూ గోపాలాన్ని తట్టి లేపాడు రమేష్.

"రాధా! ప్రాతఃసంధ్యలోని రక్తారుణిమను నింపుకొన్న నీ బింబాధరములతో ఒక్క ముద్దు.." ఇంకా కలలోనే విహరిస్తున్న గోపాలం రమేష్‌ని పట్టుకోబోయాడు.

"బాబూ అద్భుత ప్రేమకుమారా ! రాధానామాంకిత హృదయధారీ !! స్వప్నవిహారీ!!! నేనురా నీ రూమ్‌మేటు రమేష్‌ని-నీ కలల రాణి రాధను కాను" అంటూ గట్టిగా కుదిపిలేపాడు.

కళ్ళు తెరిచిన గోపాలం ఒక్క నిముషం చుట్టూ అయోమయంగా చూసాడు.

జీరో బల్బు కాంతిలో గదంతా మసక మసకగా కనిపించింది.

"ఒరేయ్ గోపాలం లాభంలేదురా... నీ ప్రేమ పిచ్చి బాగా ముదిరిపోయింది. ఇంక మీ వాళ్లకు నీ ప్రేమ వృత్తాంతం తెలియపర్చవలసిన శుభతరుణం వచ్చేసింది. ఉదయమే ఒక ఉత్తరం వ్రాసి పడేస్తాను" సీరియస్‌గా అన్నాడు రమేష్. ఆ మాటలతో పూర్తిగా ఈ లోకంలోకి వచ్చాడు గోపాలం.

"బాబ్బాబు! ఆ పని మాత్రం చెయ్యకురా, అయినా ప్రేమికుల్ని కలిపి బోలెడంత పుణ్యం మూటకట్టుకోవాలి గాని విడదీసి చచ్చేంత పాపం మూటకట్టుకోకురా ఇదేనా మన స్నేహ మాధుర్యం?... ఇదేనా మన..."

"స్టాప్... స్టాప్... ఆపరా బాబూ నీ బోర్. అయినా నాకు తెలియక అడుగుతాను. ఇలా నీలో నువ్వే కలలు కనేసుకొంటూ ప్రక్కవాడి నడుం... అమ్మా... ఆ... నడుం విరగ్గొట్టడమేనా లేక రాధకు నీ ప్రేమను తెలియజేసే మార్గమేమన్నా చూడ్డం ఉందా?" అడిగాడు రమేష్.

"హు" అంటూ ఓ కిలోమీటరు పొడవు నిశ్వాసం విడిచి "అదేరా నాకూ అంతుపట్టడంలేదు. దూరంనుండి రాధను చూస్తే-నేచాలు నా హృదయం ఏదో... ఏదో అయిపోతుంది. దగ్గరకు రాగానే తియ్యగా నా ప్రేమ సుమగుచ్ఛాన్ని చేతుల్లో పెడదామని నాలో నేను రిహోర్సల్స్ వేసుకొనేలోగానే రాధ మబ్బుల్లో చందమామలా, మేఘాల్లో



# కంప్యూటర్ కళాఖండాలు

కంప్యూటర్లు గత పాతికేళ్ళలో సమకాలీన సమాజంలోని పెక్కు రంగాలలో సమూలమైన మార్పులు తెచ్చాయి అవి కళా జగతిని కూడా ఆధునికీకరించాయి కంప్యూటర్లకు గల అన్వేషణాత్మక సామర్థ్యం వల్ల చిత్రకారులు, శిల్పులు భవన నిర్మాతలు చలన చిత్రకారులు, వీడియో కళాకారులు సతం వాటి పట్ల ఆకర్షితులవుతున్నారు నేడు కంప్యూటర్ కంట్రోల్' డిజిటల్ టెక్నాలజీ అనేది 'డిజైనింగ్' దశ నుంచి తుది స్వరూపం ఏర్పడే వరకు కళాఖండాల రూపకల్పనలో ప్రముఖపాత్ర నిర్వహించ గలుగుతున్నది లలిత కళలపైన కంప్యూటర్లు చూపుతున్న విశేష ప్రభావం ప్రదానాంశంగా ఇటీవల అమెరికాలో కంప్యూటర్స్ అండ్ ఆర్ట్ అనే ఒక విలక్షణ ప్రదర్శన జరిగింది ఈ ఎగ్జిబిషన్ని అక్కడ వివిద మ్యూజియంలలో ఒక దాని తర్వాత మరొక దానిలో నిర్వహించారు ఐ బి ఎం కార్పొరేషన్, నేషనల్ ఎండోమెంట్స్ ఫర్ ది ఆర్ట్స్, ఎడ్వాటర్ ట్రస్ట్లు ఈ ఎగ్జిబిషన్కి అవసరమైన నిధులను సమకూర్చాయి



న్యూయార్కు సాంకేతిక సంస్థలోని కంప్యూటర్ గ్రాఫిక్స్ లేబొరేటరికి చెందిన ఆర్టిస్ట్ అండ్ యానిమేటర్ రెబెక్కా అలాన్ కంప్యూటర్ ద్వారా రూపొందించి- ఆ తర్వాత ఫొటో ప్రింట్లు తీసిన త్రీ-డైమన్షనల్ మోడల్స్

మెరుపుల్లా మాయమైపోతుంది. నేను మాత్రం పుష్పించని నా ప్రేమలాగానే మోడులా ఉండిపోతున్నాను ఏంచెయ్యను?" లోకంలోని నిరాశంతా కంఠంలో ధ్వనింపజేస్తూ అన్నాడు.

"చవటాయ్ నువ్వింత తలక్రిందులుగా తపస్సు చేసేకన్నా ఇంకో చిన్న పని చేయకూడదూ?"

"ఏమిట్రా అది?" ఉత్సాహంగా ముందుకువంగి అన్నాడు.

కిటికీలోంచి చల్లని గాలి శరీరాలకు హాయిని కూర్చుస్తోంది. చిరుగాలికి కదులుతున్న మామిడిచెట్ల ఆకులు-'ప్రియుని చెవిలో ఊసులాడుతున్న ప్రియురాలి మోముపై జీరాడుతున్న ముంగురుల్లా' ఉన్నాయి.

"ఏముంది? ప్రేమ ప్రవాహానికి ఇవతల నువ్వున్నావు. అవతల రాధ ఉంది. ఇప్పుడు రెండు తీరాలనూ కలుపుతూ వారధి కట్టెయ్యడమే" అన్నాడు రమేష్.

"ఎలా?" అమాయకంగానూ, అయోమయంగానూ అన్నాడు.

"అదేనోయ్ ప్రేమ లేఖ వ్రాసెయ్యడమే."

గోపాలం పీల్చిన గాలి ఒక్కక్షణం గుండెలో గిలిగింతలు పెట్టింది. ఆ వెంటనే ఏదో భయం మనసు నావరించుకొంది.

"అయ్యబాబోయ్! ప్రేమ లేఖే!! ఒరేయ్ నన్నెందుకురా ఏడిపిస్తావు? నేనసలే తెలుగులో పూర్" బిక్కమొగంతో అన్నాడు.

"సరేలే ఆ ఏడుపుకూడా నేనే ఏడుస్తాను కాగితం కలం తియ్" మంచంమీద బాసింపట్టువేస్తూ ఆదేశించాడు.

బుద్ధిమంతుడైన కుర్రాడిలా గోపాలం కాగితం, కలం తీసుకొచ్చాడు.

"ఆ ఇప్పుడు వ్రాయ్.." అంటూ చెప్పటం మొదలు పెట్టాడు రమేష్.

'ప్రియమైన రాధా!

నా హృదయాకాశంలో రాయంచలా విహరిస్తున్న ప్రేమ విహంగమా! ఏ శుభ ముహూర్తంలో నీ సుందర రూపం నా కనుపాపలో నిలిచిందో ఆ క్షణం లోనే నా హృదయ ఫలకంపై ప్రేమ అనే కలంతో అనురాగం అనే సిరా నింపి, దానితో నీ పేరును అందంగా చిత్రించుకున్నాను.

నాటి నుండి నీ కటాక్ష వీక్షణాల కోసం, నీ ప్రేమామృతవర్షం కోసం పరితపిస్తూ విరహాగ్నితో దహించుకు పోతున్నాను. నువ్వు లేనిఈ లోకం తావి లేని పూవు లాంటిది. నిన్ను పొందలేని నా జీవితం పల్లవి లేని పాట వంటిది.

నాకు తెలుసు. నీ హృదయంలో నా రూపం సుప్రతిష్ఠమై ఉంటుందని. అందుకే ఇద్దరం జంటగా చిలకా గోరింకల్లా ప్రేమవనంలో స్వేచ్ఛగా విహరిద్దాం.

నీ ప్రేమను కాంక్షించే -
నీ ప్రేమ పూజారి
గోపాలం'

"ఎలావుందోయ్ మన ప్రేమలేఖ" కించిత్ గర్వంగా తలెగరేస్తూ గోపాలం వైపు చూశాడు రమేష్.

"అన్యాయంరా 'మన' కాదు 'నా' ప్రేమలేఖ" ఏడుపు మొహంతో అన్నాడు గోపాలం.

"సరేలేవోయ్...నీ ప్రేమలేఖేలే. .ఈ లేఖని చూడగానే రాధ మనసు వెన్నెల కిరణం సోకిన చంద్రకాంత శిలలా కరిగి నీరై..."

"అయ్యో నీరైపోతే ఎల్లారా? ఆ నీటిలో నా ప్రేమ కొట్టుకుపోదూ?"

"అక్కడే ఉందిలేవోయ్ అసలు ప్రేమ రహస్యం, ఉదయమే ఈ లేఖ రాధకి అందజెయ్యి. . ఆ తర్వాత నూస్కో...."

అంటూండగానే-

"కొక్కొరోకో" ఎక్కడినుండో ఓ కోడికూత వినిపించింది.

"అదుగో కుక్కురారావం-కాదు నా ప్రేమకు శంఖారావం" అంటూ దిగ్గున మంచం దిగాడు గోపాలం.

"కొత్త ప్రేమ పిచ్చోడు పొద్దెరుగడట.. - ఇంక నీ పాట్లేవో నువ్వుపడు...హాయ్..." ఆవులిస్తూ దుప్పటి ముసుగేసేసాడు రమేష్.

* * *

పక్షుల కిలకిల రావాల సుప్రభాతాలతో మేల్కొన్న లోకం బద్ధకంగా ఆవులిస్తోంది..

చిగురాకులమీద నిలిచిన మంచు బిందువులపై లే ఎండ కిరణాలు తళుక్కున మెరుస్తున్నాయి.

గోపాలం మొహం లాగానే ఆకాశంలో సూర్యుడు కూడా వెలిగిపోతున్నాడు.

రాధ ఇంటిముందు కరెంటు స్తంభానికానుకొని నిల్చుని ఎదురు చూస్తున్నాడు గోపాలం.

సినిమాల్లో, నవలల్లోలాంటి ప్రేమ సన్నివేశాలు బోలెడు అతని మదిలో చెక్కర్లు కొడుతున్నాయి.

మనసంతా ఉద్విగ్నంగాఉంది. క్షణమొక యుగంలా గడుస్తోంది.

కొన్నియుగాల తర్వాత ఓ పదేళ్ళ కుర్రాడు ఆ ఇంట్లోనుండి బయటకొచ్చాడు. గోపాలం వాడ్ని మచ్చిక చేసుకొని మిల్క్‌చాక్లెట్ లంచంగా సమర్పించుకొని తన ప్రాణాన్నే వాడి చేతిలో పెడుతున్నట్లుగా తన ప్రేమలేఖని పెట్టి రాధకి ఇవ్వమని పంపాడు.

# ప్రేమాయణంలో...

ఆ కుర్రాడు అలా లోనికి వెళ్లాడు.

"హాయ్ గోపాలం...ఇప్పటికి ఈ ప్రేమ చకోరిపై దయగలిగిందా? ధన్యురాల్ని! నీ ఊహలలో ఊయలలూగుతూ నీ పలకరింతల-లో పులకరించిపోతూ కలవే ఇలగా మలచుకొని నీ సన్నిధిలో గడుపుతున్న ఈ దీనురాలిపై ఇప్పటికైనా దయగలుగజేసినందుకు ఆ దేవునికి నమస్సుమాంజలులు.

నా హృదయం రాత్రినుండి చెబుతూనే-ఉంది. 'రాబోయే ఉదయం నీకు శుభోదయం. నీ దేవుడు నీకు ప్రత్యక్షమయ్యే మహోదయం' అని. ఉదయాన్నే కనులు తెరిచే సరికి-'రెక్కలు తొడుక్కొని ఎగిరి వచ్చిన రాజహం-సలా నీ ప్రేమ లేఖ'...దర్శనం ఇచ్చింది. అబ్బ! అది ప్రేమలేఖా? కాదు. ఎంతమాత్రంకాదు. నా హృదయంపై చెక్కిన ప్రేమశాసనం..." ఊహలలో తేలిపోతున్నాడు గోపాలం.

"ఏయ్ ! నువ్వేనా గోపాలం అంటే?...." పిడుగులాంటి కంఠధ్వనికి ఉలిక్కిపడి తేరుకొనేసరికి ఎదురుగా సినిమాల్లో జగ్గారావులాంటి పర్సనాలిటీ నిల్చొనుంది చేతిలో తను వ్రాసిన ప్రేమలేఖతో.

"అయ్యబాబోయ్ కొంపమునిగింది. రాధకి అన్నయ్య ఉన్నాడని తెలుసుకోకపోవడం తప్పైపోయింది. గోపాలం ఈ రోజుతో నీపని సరి" అనుకొంటూ పరుగందుకోబోయాడు.

"ఎక్కడకు పోతావుబే?" చొక్కా అందుకుంటూ ఇనుప ముక్కల్ని నవులు-తున్నట్లుగా గరగరలాడిందా పర్సనాలిటీ.

"అబ్బే.. ఎక్కడకు పోతాను?" తడ-బడుతూ గోపాలం.

"ఈ ప్రేమలేఖ నీదేనా?" గర్జించాడు.

"అబ్బే నాకేం తెలియదు! రమేష్ చెప్పాడు..అహహ. కాదు కాదు నాదే" నీళ్లు నములుతూ అన్నాడు.

"నీ చుంచెలుక మొహానికి ప్రేమ కావా-ల్సొచ్చిందా? దానికి తోడు నా భార్యకు ప్రేమ లేఖ వ్రాస్తావా?"

"అబ్బే..అదీ..అదీ..రాంగ్ అడ్రస్..అబ్బ మీకండలెంతబాగున్నాయండీ. నాగార్జున ఎరువుతో పెంచారా?" చేత్తో కండల్ని నిమురుతూ అన్నాడు.

"ఏయ్ మాట మార్చకు. నేనసలే మంచోడ్నికాను" గుర్రుమంటూ అన్నాడు.

"అది తెలుస్తూనే ఉందిలెండి"

"అదిగో మళ్లీ..ఊ సరే! ఏదో కుర్రా-డివని ఇప్పటికి వదిలేస్తున్నాను. ఇంకోసారి ఇలాంటి వేషాలేశావో?" ఉరుముతూ అన్నా-డు.

"అబ్బే ఇంకెందుకేస్తానండీ!" అంటూ వెనక్కి తిరిగి చూడకుండా పలాయన మంత్రం పఠించాడు.

ఎందుకో మొదటిసారిగా మనసంతా నిరాశ ఆవరించుకొంది.

ఆ రోజంతా ఆ సంఘటన మెదడును కలవరపరిచేసింది. ఒక్క రోజులోనే పది లంఖణాలు చేసినవాడిలా డీలా పడిపోయాడు.

గోపాలం అవస్థని చూస్తున్న రమేష్ ఎంతగా ధైర్యం నూరిపోస్తున్నా గోపాలం మనసు మాత్రం కుదుటపడటంలేదు.

రాత్రంతా నిద్రలేమితో బాధపడిన గోపాలాన్ని జాలిజాలిగా చూస్తూ సూర్యుడు తూర్పు కొండపైకి చేరుకున్నాడు.

'మూర్తీభవించిన నిరాశ' లా నైరాశ్యం-లో వున్న గోపాలం ఒక గమ్యం లేకుండా ఎక్కడెక్కడో తిరిగి సాయంకాలానికి పార్కుకి చేరుకున్నాడు.

పచ్చని లాన్‌లో అక్కడక్కడా కూర్చున్న జంటలని చూసేసరికి అదోలా అయిపోయా-


చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి

ఉచిత వైద్యసలహాలు

ఆయుర్వేద రంగంలో విశేష అనుభవంగల వైద్యవిద్వాన్, ఆయుర్వేద భిషక్ శ్రీ ద్విభాష్యం కాశీ విశ్వనాథం సన్స్ వారు మీ ఆరోగ్య సమస్యలకు ఆంధ్ర సచిత్రవార పత్రిక ద్వారా వ్యక్తిగత సలహాలు యిచ్చెదరు. మీ సమస్యలను క్లుప్తంగా కార్డు/ ఇన్‌లాండ్ లెటర్ ద్వారా ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి వ్రాయండి.

పేరు . . . . . . . . . . . . . . . . . . . . . . .

వయస్సు . . . . . . . . . . . . . . . . . . . . .

వ్యాధి వివరములు.

చిరునామా . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .



నూతనయవ్వనంపొందండి! సంతానవంతులుకండి
చర్మవ్యాధులు నుండి విముక్తులుకండి!



వాస్తు ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత అంగము చిన్నదగుట అవసర కాలమందు అసంతృప్తి దాంపత్యా సుఖం లేక పోవుట సంతానము లేకపోవుట ఉబ్బసం సొరియాసిస్ పొడలు, మరద తెలుపు (బొల్లి) నలుపు ఎరుపు మచ్చలు రసిపుండ్లు ఎముసంబంధమైనవ్యాధులు స్థూలా మూలశంకలు స్త్రీలకుసుమ వ్యాధులు బ్లడ్‌ప్రషర్ పక్షవాతము మెహపొడలు సమస్త దీర్ఘ వ్యాధులకు చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు

ప్రతినెల క్యాంపులు –

ప్రతినెల క్యాంపులు:

రాజమండ్రి 1,16 తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మంవద్ద,
కాకినాడ 2,17 తేదీలలో "వీనస్ AC లాడ్జి", కల్పనాటాకీస్ఎదుట
భీమవరం 3,18 తేదీలలో "షణ్ముఖలాడ్జి"
ఒంగోలు 9 వ తేదీ "హోటల్ పూర్ణిమ" AC, బస్టాండ్ దగ్గర
ఖమ్మం 25 వ తేదీ "హోటల్ కిన్నెర" AC, బస్‌స్టాండ్ దగ్గర

Note ప్రతికేంద్రంలో ఉ॥ 10-00 గం॥ నుండి రాత్రి 10-00 గం॥ వరకు పైతేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు

డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521301 * ఫోన్స్: 2522 & 2540.

SHAH.

# ఫోటో వ్యాఖ్య పోటీ– 20 ఫలితాలు

## బహుమతి పొందిన వ్యాఖ్య



**'కుక్కపైస్వారీ చేసే చక్కని బుల్లెమ్మా
దానికున్న విశ్వాసం నరునికి లేదమ్మా!''**

– సి. కామేశ్వరరావు (కాశీబుగ్గ)

''గుర్రం ఎక్కాలని పిల్లలకైనా వుండదా మక్కువ!
కుక్కకైనా కళ్లెం వేస్తే స్వారీకి ఏమి తక్కువ!''

– సాదు జయలక్ష్మి (ఆకివీడు)

''ఎక్కావు కుక్కను ఎంచక్కా
తాతయ్య వుండగా పక్క
భయమెందుకే బంగరు చుక్క!''

– సాహిత్యాన్వేష్ (నందికొట్కూర్)

''విశ్వాసం గల నేస్తంతో స్నేహం
విశ్వ సౌభ్రాతృత్వానికి సంకేతం!''

– ఎం. ఆర్. వి. సత్యనారాయణమూర్తి (పెనుగొండ)

## లక్కీ పేర్లు

వై భక్తవత్సలరావు– నర్సరావుపేట, జి సూర్యం– కాకినాడ, షేక్ అమీనుల్లా– తూబాడు, ఎస్ వరలక్ష్మి– గవరకంచరపాలెం, ఎన్ మనోహరరెడ్డి– చిల్లకూరు, జి పూర్ణతాయారు– అమలాపురం, కె పి ప్రసాద్- సికింద్రాబాద్, పి ప్రశాంతి– కడప, ఎం జయలక్ష్మి– విజయనగరం, ఆర్ కేశవరావు– అనకాపల్లి ●

## ప్రేమాయణంలో...

డు. రాధతో తను కూడా అలా కూచొనే అదృష్టం లేదే అని తెగ బాధ పడిపోసాగాడు

నెమ్మదిగా నడుచుకుంటూ ఒక బోగన్-విల్లా చెట్టుక్రిందకు చేరుకున్నాడు. చెట్టునిండా విరగబూసిన పువ్వులు నేలంతా రాలి తివాచీ పరిచినట్లు గమ్మత్తుగా ఉంది.

ఉండుండి ఒక్కసారిగా కుడికన్ను అదిరింది.

ఆ వెనువెంటనే 'దట్టంగా ముసిరిన మబ్బులమధ్య తళుక్కున మెరిసిన శంపాలతలా' రాధ కళ్లముందునుండి సాగిపోయింది.

అంతా ఒక్క క్షణం-

ఉద్వేగంతో గోపాలం గుండె కొట్టుకోడం మానేసి మరుక్షణం రెట్టింపు వేగాన్ని పుంజుకొంది.

"జగమే మారెనులే మధురముగా ఈవేళ-" పార్క్ రేడియోలో నుంచి పాట మంద్రంగా వినబడుతోంది.

'మంచి తరుణం మించినన్ దొరుకదు' అనుకొంటూ గబగబా రాధ వెళ్లిన వైపు అడుగు లేశాడు గోపాలం

గుల్‌మొహర్ చెట్టుక్రింద కూర్చున్న రాధ తనవైపే వస్తున్న గోపాలాన్ని చూసి చిరునవ్వు నవ్వింది.

ఆ మాత్రం రెస్పాన్స్ వచ్చినందుకు ఉక్కిరిబిక్కిరైపోయాడు.

"రాధా..నువ్వంటే నా కెంతో ఇష్టం. ..నిజంగా నిజంగా ఐ లవ్ యూ.." మళ్లీ అవకాశం దొరకదేమోననికంగారుగానూ, ఉద్వేగంగానూ- ఎలిమెంటరీ కుర్రాడు పాఠం అప్పజెప్పినట్లుగా చెప్పేశాడు.

అదే అతను చేసిన తప్పు.

ముందుగా చెంప ఛెళ్లుమంది. ఆ తరువాత కళ్లముందు నక్షత్ర మండలాలు దర్శనమిచ్చాయి. ఉరుములు-మెరుపులు విరుచుకుపడ్డాయి.

తేరుకొని చూసేసరికి తనమీదకు దుముకుతున్న వ్యక్తిని కొందరు బలవంతంగా వెనక్కి లాగుతున్నారు.

"రాస్కెల్ రాధ నా కాబోయే భార్య. ఇంకోసారి రాధ పేరెత్తావంటే నాలుక చీరేస్తాను" వీరంగం వేస్తున్నాడా వ్యక్తి.

"అయ్యబాబోయ్ ప్రేమంటే పార్కులవెంట తిరగడం, యుగళగీతాలు పాడుకోడం.. ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకొంటూ యుగాలు గడిపేయడం అనుకున్నానుగానీ అమ్మోయ్..-బాబోయ్..ఇన్ని బాధ లున్నాయా.." రిక్షాలో కూలబడుతూ అనుకున్నాడు గోపాలం.

అయ్యో అదండీ గోపాలం ప్రేమాయణంలో పిడకల వేట.

ఇప్పుడు సదరు గోపాలం ఏంచేస్తున్నాడంటారా?

తండ్రి చూపిన పిల్ల మెడలో బుద్ధిగా తాళి కట్టేసి ఆపై తల వంచుకొని మరీ ఆఫీసుకు వెళ్లి వస్తున్నాడు.

అన్నట్లు ఏ కేంటీన్‌లోనో- సిటీ బస్-లలోనో- కూరల మార్కెట్ లోనో- లేక ఇటువంటి మరే స్థలంలోనైనా ఈ పాటికి మీకు కనిపించే ఉండాలే.